
# ఓం శ్రీ నాన్న గురుదేవా!


2-12-2001

**గిరి ప్రదక్షిణం** :- (పళని స్వామి గుడి) దగ్గర



What is మూల తలంపు? దేహముతో తాదాప్యం పొందే నేనే మూల తలంపుగా వ్యక్తమౌతుంది. అది నిజము కాదు. మోక్షం అంటే మూల తలంపు లోంచి విడుదల పొందడం. ఎక్కడకి వెళ్లినా మూల తలంపు ఉంటుంది. మూల తలంపు పోతే కోటిమంది మధ్య కూర్చున్నా వాడికి liberation వచ్చేస్తుంది. అన్ని తలంపులు మూల తలంపు మీద ఆధారపడి ఉన్నాయి. రోగ కారణం పోవాలి. ప్రాణాయామానికి మూల తలంపు అణుగుతుంది, కానీ నశించదు. అణగటం వేరు, నశించటం వేరు. ఆంధ్రాలో సుబ్రహ్మణ్య స్వామి అంటారు. తమిళంలో మురుగన్ అంటారు. ఈయన అమ్మా, నాన్నల మీద కోపగించుకొని కైలాసం నుంచి వచ్చేసాడు. నారధుడు అన్నాడు నీకు కోపం రావటం వల్లనే earth మీదకి వచ్చావు లేకపోతే అమ్మా, నాన్నల దగ్గర ఉండి పోదువు. నీవు earth మీదకి రాకపోతే జీవులందరూ అజ్ఞానంలో ఉండిపోదురు. వెంకటేశ్వర స్వామి 50%, విష్ణువు 50% సుబ్రహ్మణ్య స్వామి అయి ఉన్నారు. సుబ్రహ్మణ్య స్వామిని దండాయుధపాణి అంటారు. దండమనే ఆయుధం చేతిలో కలవాడు అని అర్థం. ఈయన గోచీ పెట్టుకుని వచ్చేశాడు. సన్యాసం పుచ్చుకున్నాడు. స్కందాశ్రమాన్ని స్కందస్వామి కట్టించాడు. ఆ రోజులలో ఆయన తాపిమేస్త్రి. స్కందుడు,

స్కందస్వామి రెండు పేర్లు కలిసి వస్తాయని దానికి స్కందాశ్రమం పేరు పెట్టారు. ఈయనని గుహేశుడు అని కూడా అంటారు. గుహేశుడు అంటే హృదయ గుహలో ఉన్నవాడు. మామిడి పండులో తొక్క, టెంక, పీచు, రసం ఉంటాయి. మామిడి పండు శివుడు అయితే ఈయన ఒట్టి రసం. ఇంక మనం పడేసేది ఏమీ ఉండదు. మామిడిపండు అయితే తొక్క పడవేయాలి, పీచు వదిలేయాలి. మీ పూర్వజన్మలో మీరు చేసిన సత్కర్మ పుణ్యమే మిమ్మల్ని అరుణాచలం తీసుకువచ్చింది. మీరు రావాలనుకుంటే రాలేరు. ఆ Tide (కెరటం) మనల్ని ముగింపుకు తీసుకొని వస్తుంది. అర్థమవ్వకపోయినా ఇదే final. అయితే మొట్టమొదటే ఇక్కడకి వచ్చేస్తే ఇది final అని తెలియదు. దేశం అంతా తిరిగి మొట్టికాయలు తిని ఇక్కడకి వస్తే అప్పుడు ఇది final అని అర్థమవుతుంది. పడవకి తెరచాప ఎత్తి ఉంచితే గాలి వస్తే అది గెంటుకెళ్తాది. తెరచాప మూసేస్తే గాలి వచ్చినా అది గెంటుకెళ్ళదు. అందుకని మనకు open heart ఉండాలి. అది కూడా గురువు అనుగ్రహం వల్లే వస్తాది. గురువు అనుగ్రహం వల్ల open heart కాదు Right attitude కూడా వస్తుంది. Right attitude ఉంటే Wrong attitude slow గా తగ్గిపోతుంది. కొంతమంది డాక్టర్లు రోగం ఒకటైతే మందులు వేరొకటి ఇస్తారు. Mercy ఉన్న డాక్టర్లు అయితే పొరపాటు అయ్యింది క్షమించండి అని అంటారు. ప్రాణాయామం వల్ల మూల తలంపు అణుగుతుంది, కానీ నశించదు. చనిపోయిన పాము వల్ల ప్రమాదం ఉండదు కానీ




అణిగిన పాము వల్ల ఎప్పుడైనా ప్రమాదమే. మనిషికి ఏ కారణం వల్ల దుఃఖం వచ్చినా Realization వచ్చాక

మనకు తెలియక ఎంత దుఃఖ పడిపోయాం అనుకుంటాము. మనిషికి దుఃఖం అంటే ఇష్టం ఉండదు



ఎందుకంటే అది నిజం కాదు. లోపల హృదయ గుహలో దుఃఖం లేదు. కాబట్టి అది Reject చేసేస్తుంది. అశాంతి స్వరూపంలో లేదు గనుక మనకి అశాంతి అంటే ఇష్టముండదు. మూల తలంపు మూలంలో ఉన్న వస్తువుకి చావులేదు. ఎందుకంటే అదే మనమైయున్నాము. ఈ పుస్తకానికి సొత్తు నీవు. అలాగే ఈ సృష్టికి సొత్తు స్వామి. స్వామి అంటే సొత్తు కలవాడు. ఈ సొత్తు నీదీ కాదు, నాదీ కాదు. మధ్యలో వచ్చాము, మధ్యలో వెళ్లిపోతాము. ఈ గుడికి మనం వచ్చాం, చూసి వెళ్లిపోతాము. గుడిని చూసేవాళ్ళు వేరే ఉన్నారు. మనం పోతే లోకం ఏమైపోతుందో అనుకుంటాము. అదే మూల తలంపు. Subject అర్థమవ్వటానికి తెలివితేటలు చాలవు. పుణ్యబలం వుండాలి. చేసే సాధన సరైనదైతే మీ మాటలో, చేతలో స్పష్టత వస్తుంది. అలా చెయ్యకపోతే మీ సాధన సరిగ్గా లేదని లెక్క. సహృదయం లేకపోతే సద్వస్తువు తెలియదు. తట్టినా తెరవబడదు. అడిగినా ఇవ్వబడదు. నీవు కావాలి అని అనుకోకపోయినా సహృదయం ఉంటే అదే వచ్చేస్తుంది. మనము చదివే చదువులకి, సాధనకి ఏమీ సంబంధము లేదు. ప్రహ్లాదుడు మాట :- చదువవలెను చదువవలెను చావులేని చదువు చదువవలెను. కొంతమంది final వద్దు మాకు enjoyment బాగుంది కనుక ఇదే కావాలి అంటారు. (కుమారుడు) “కు” అంటే చెడ్డ “మారుడు” తొలగించేవాడు. అంటే చెడ్డని తొలగించేవాడు. సుబ్రహ్మణ్యం అంటే బ్రహ్మమును ఒక మోస్తరుగా కాదు బాగా తెలిసినవాడు. దూరంగా వుండే వస్తువు స్పష్టంగా కనపడదు. అరచేతిలో వుండే వస్తువు స్పష్టంగా కనపడుతుంది. కుబేరలింగం అంటే కుబేరుడు అర్చన చేసిన లింగం. కెరటాలు ఉంటే సముద్రాన్ని తెలుసుకోవడం తేలిక. కెరటాలు లేకపోతే సముద్రాన్ని తెలుసుకోవటం కష్టం. మీరు అందరూ మేము చెప్పేది శ్రద్ధగా వింటున్నారు. బ్రహ్మం తెలిసాక ఆ విన్న దానిమీద ఆశక్తే వుండదు. ఆ స్థితి పొందటానికి గురువు కారణం. కాబట్టి ఆ స్థితి వచ్చాక కూడా గురువు మీద ప్రేమ వదలద్దు. చీకటిని తొలగించేవాడు గురువు. లింకన్ మాట :- I am slow walker but never walked back. Body ని ప్రారబ్దానికి వదిలేసి సాధన చెయ్యి. నీ ప్రయత్నం నువ్వు చెయ్యి. దేహానికి ప్రారబ్ధం ఉంది కాని Truth కి ప్రారబ్ధం లేదు. కృష్ణుడు ఇష్టాయిష్టాలు గురించి, రాగద్వేషాలు

గురించి అనేక కారణాలు చెప్పాడు కానీ భగవాన్ ఇవన్నీ నిన్ను ఎవరు తలపెట్టమన్నారు? అనేవారు. ఏది మనకు అవసరమో అది తలపెట్టుకుంటే అది మనం అవుతాము. అప్పుడు A.C లో వున్నట్లు ఉంటుంది. భగవాన్ దేనిని బలవంతం పెట్టరు. వచ్చిన వాళ్ళని వెళ్ళమనరు. వెళ్ళిపోతాము అన్న వాళ్ళని ఉండమనరు. ఇష్టం అయితే వినటం లేకపోతే లేదు. ఇష్టం అయితే జీర్ణం చేసుకోవడం లేకపోతే ఊసేయడం. మనస్సుని ఆత్మయందు నిలబెట్టు అనాత్మ గురించి మాట్లాడకు.



**భగవాన్ వంతెన దగ్గర** :- మనం ఈశ్వరుని కోర్కెలు కోరుకోవడం ఎటువంటిదంటే బంగారం ఇద్దామనుకున్న వారిని రాగి అడిగినట్లుంటుంది. ఆయన మనకి జ్ఞానం ఇవ్వాలనుకుంటున్నారు. కానీ మనం బాహ్యమైన కోర్కెలు కోరుకుంటున్నాము. పెద్ద గుడి దగ్గర నుండి ఆదిఅన్నామలై గుడి వరకు పార్వతీ దేవి, ఆదిఅన్నామలై గుడి నుండి పెద్ద గుడి వరకు ఈశ్వరుని భాగం మన కళ్ళకు వేరుగా కనిపిస్తున్నాయి గానీ వాళ్ళిద్దరూ ఒక్కటే. శివుడు రూపంలో ఉన్నది పార్వతి. పార్వతి రూపంలో ఉన్నది శివుడు. రెండూ ఒకటే. చూపులు తేడా. అహంకారం పోతే ఒకటే. అహంకారం ఉంటే రెండూ. ఒకసారి చలం గారు దీక్షితులు గారికి అరుణాచలం వచ్చి కొండను దర్శనం చేసుకోమని ఉత్తరం వ్రాసారు. కొండ ఎప్పుడూ ఉంటుంది కదా! అని దీక్షితులు గారు reply ఇచ్చారు. చలం గారు కొండ ఎప్పుడూ ఉంటుంది గానీ మీరు ఎప్పుడూ ఉండరు అని తిరిగి reply ఇచ్చారు. చనిపోయిన వారికి దుఃఖం ఉండదు. బ్రతికి ఉన్నవారికి

దుఃఖం ఉంటుంది. అందుచేత మీరు బ్రతికుండగానే చనిపోండి. జ్ఞాని ఈశ్వరుడు కంటే గొప్పవాడు. ఎందుచేతనంటే ఈశ్వరునికి ఇంకా Administrative పని వుంటుంది. జ్ఞానికి ఆ పని వుండదు. జ్ఞానికి సృష్టి లేదు. జ్ఞాని office కి వెళ్ళక్కర్లేదు. ఆయనకి అన్నం తిని పరిగెత్తే పని లేదు. భగవాన్ గిరి ప్రదక్షిణ రెండు, మూడు రోజులు చేసేవారు. అదేమిటి స్వామి అని అడిగితే మమ్మల్ని పలకరించే వాళ్ళు ఎవరూ లేదు కదా! అనేవారు.



**కుబేరలింగం దగ్గర** :- నమస్కారం పెట్టేవారు ఎవరు? పెట్టించుకునేవారు ఎవరు? దీనికి శేషాద్రి స్వామి ఏమనేవారంటే మాకు ఇష్టం కనుక మేము పెట్టుకుంటున్నాము. ఆ తిరకాసు గొడవలేవీ మాకొద్దు అనేవారు. కొందరు భక్తులు మీలో మమ్మల్ని కలుపుకోవద్దు ఇలాగే బాగుంది అని enjoy చేసే భక్తులు కూడా ఉన్నారు. మనం ఇక్కడ వాళ్ళమే. పాతాళమెరక వెళ్ళి ఇక్కడకు వచ్చాము. అరుణాచలేశ్వరుడిని promotion లు అడగటం. బంగారం ఇచ్చేవాడి దగ్గర రాగి అడగటం లాంటిది. మనం చనిపోయిన దేహం ఉండదు అనుకుంటాము గానీ భగవాన్ ఇప్పుడు కూడా లేదంటారు. దేహం ఎవరిది? నేను అనే తలంపుది. నేను అనే తలంపు ఉంది కాబట్టి దుఃఖం వస్తుంది. దేహం చనిపోయిన తరువాత దేహం ఏడవదు. మూల తలంపు ఏడుస్తుంది. ఎందుకంటే దేహం నేను అని మూల తలంపే అనుకుంటుంది. దాని మూలం దానికి తెలిసే వరకు ప్రతి జన్మలో ఏదో దేహంతో తాదాప్యం ఉంటుంది. దాని మూలం తెలిసే వరకు కాని దానితో తాదాప్యం పొందడం మానదు. సత్య సాక్షాత్కారం పొందే వరకు సత్యం కాని దానితో identify అవ్వకుండ

ఉండలేదు. మాణిక్య వాచకర్ కి కవిత్వం అంటే చాలా ఇష్టం. ఆయన భగవాన్‌తో Business చేసేవారు. నా అహంకారం నువ్వు తీసేసుకో, నీ జ్ఞానాన్ని నాకిచ్చెయి. ఇది Business. ఈ బేరంలో నాకు లాభం, నీకు నష్టం. నా దగ్గర పనికిరానిది తీసుకుంటున్నావు. నాకు పనికి వచ్చేది ఇస్తున్నావు. భగవాన్ ఎవరినైనా మాణిక్య వాచకర్ లాగ వ్రాయగలవా! అని అడిగేవారు. మాణిక్య వాచకర్ పాటలు పాడేడు గాని వ్రాయలేదు. అవన్నీ గాలికి పోయాయి. మాట కంటే వ్రాత ఎక్కువ ఎక్కువ కాలం నిలబడుతుంది. అందుకని ఒకరోజు



చిదంబరేశ్వరుడుగా వచ్చి పాటలు పాడమని అడిగారు (అరుణాచలేశ్వరుడు). పాటలు అంటే అర్థమేమిటి అని అడిగారు. వాడే వీడు. అంటే అరుణాచలేశ్వరుడే చిదంబరేశ్వరుడు. మాణిక్య వాచకర్ Minister గా చేసేవారు. ఆ పదవిని ఊడ గొట్టించే వాడు కూడా చిదంబరేశ్వరుడే. 18వ అధ్యాయంలో ఈశ్వరుడుని శరణు వేడుకో అని చెప్తాడు కృష్ణుడు గానీ ఆయనే ఈశ్వరుడు. ఈశ్వరుడు వేరు, ఈయన వేరు అని అర్జునుడు ఒకొక్కసారి Miss అవ్వచ్చు. మనం కూడా ఒకొక్కసారి రెప్పపాటులో Miss అయిపోవచ్చు. శరణాగతి నిన్ను నీ బుద్ధిలోని దోషాలు నుండి నిన్ను విడుదల చేసి నీకు మోక్షాన్ని ఇస్తుంది. ఏ శక్తి అయితే నిన్ను విడుదల చేసిందో అదే శక్తి నీకు మోక్షాన్ని ఇస్తుంది. కృష్ణుడు విశ్వరూపదర్శనంలో జ్ఞాని పరమపదం అని చెప్పారు. ఇక్కడ కూడా మోసమే. పరమపదమే Body కింద వ్యక్తమయింది. మనం ఒక్క క్షణం Careless గా ఉంటే fail అయిపోతాము. అతి చనువు వల్ల కూడా ఒకొక్కసారి Miss అయిపోతూ ఉంటాము. విష్ణువుని భుజగశయనం అంటారు. అంటే పాము మీద పడుకోవటం. విష్ణువు పాము మీద పడుకుని కూడా శాంతిగా వున్నాడు. మనం పరుపు మీద పడుకుని కూడా శాంతిగా ఉండుట లేదు.

మనకి అనేక comforts ఉండచ్చు కానీ ఇవన్నీ వున్నా మనకి నిద్ర పట్టలేదు అనుకో వీటి యొక్క ప్రయోజనం ఏమిటి? భగవాన్ నీకు ఎన్ని అవకాశములిచ్చినా జ్ఞానం పొందలేకపోతే వీటి ప్రయోజనం లేనట్లే. చాలామంది మనుష్యుల్ని పోల్చుకుంటే మనకి ఎక్కువ అవకాశాలు ఇచ్చాడు. అవి మనం ఉపయోగించుకోవట్లేదు.Current వున్నప్పుడు కరెంటు విలువ తెలియట్లేదు. భగవద్గీత చెప్పినవాడు, విన్నవాడు, వ్రాసినవాడు కూడా కృష్ణుడే. వ్రాసినవాడు వ్యాసుడు అని చెప్తారు. చేతులు మాత్రమే తేడా. వ్యాసుడికి రెండు చేతులు, విష్ణువుకి నాలుగు చేతులు. మనస్సు తెల్లగా ఉంటే మనకి జ్ఞానం వస్తుంది. తెలుపు మనస్సుకి తొందరగా జ్ఞానం వస్తుంది. కొంతమంది శరీరం తెల్లగా వుండి మనస్సు నల్లగా ఉంటుంది. కొంతమందికి శరీరం నల్లగా వుండి మనస్సు తెల్లగా ఉంటుంది. గనుక Body color ని బట్టి మనం Judge చెయ్యలేము.

Archival Courtesy: Krishnam Raju garu & Baby garu Family, Bhimavaram

*****